కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 11 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ ఆత్మీయ పరామర్శ



### క్రోని క్యాపిటల్స్ నుంచి

# జార్ఖండ్‌ను రక్షించండి





- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి
- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- జార్ఖండ్ రాష్ట్ర ఎన్నికల ప్రచార సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్ట్ నుంచి జార్ఖండ్‌కు విముక్తి కల్పించండి... ఇండియా కూటమి అభ్యర్థులను తాజా ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎఐసిసి సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెయినర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం జార్ఖండ్ రాష్ట్రం రాంఘర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. చిత్తార్పూర్ సీ,డీ బ్లాక్ మిగతా 2లో..

### నందిని విక్రమార్క సమక్షంలో

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

4



### పొలాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలి

- ఏదులాపురం సెక్షన్ ఏఈ జిల్లా ప్రభాకర్ రావు
- గుర్రాలపాడు లో విద్యుత్ శాఖ పొలం బాట

3



## హామీలను వెంటనే అమలు చేయాలి

- సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- ఉత్సాహపూరితంగా సిపిఎం వన్ టౌన్ మహాసభలు

2



## క్రోని క్యాపిటల్స్ నుంచి

# జార్ఖండ్‌ను రక్షించండి

(మొదటిపేజీ తరువాయి..)

రాజరప్ప బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా జార్ఖండ్ ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడారు . డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ జార్ఖండ్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఏఐసీసీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మల్లిఖార్జున ఖర్గే నాయకత్వం లో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా చేసిన జోడో యాత్ర తో దేశం లో ప్రజాస్వామిక శక్తులను ఏకం చేశారని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ రెండు సందేశాలు ఈ దేశానికి ఇచ్చారని వివరించారు. విద్వేషాలను రగిలించే వారి చేతిలో ఈ దేశాన్ని పెట్టేందుకు మేము సిద్ధంగా లేము, విశాల భారతదేశంలో ప్రేమ అనే దుకాణం తెరిచి అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇస్తామని సందేశం ఇచ్చారని వివరించారు. అదే సందర్భంలో ఈ దేశంలోని వనరులు, సంపద, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ దేశ ప్రజలకే చెందాలి తప్ప కొద్ది మంది క్రోనీ క్యాపిటల్ లిస్ట్ ల చేతిలో పెట్టేందుకు సిద్ధంగా లేమని సందేశం ఇచ్చారని తెలిపారు. అదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిటల్ లిస్ట్ ఈ దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పోరాటం చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే జార్ఖండ్ వనరులు రక్షించబడ తాయని అన్నారు. ఈ దేశ సంపద జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలి అంటే రాజ్యాంగాన్ని రక్షించుకొని ముందుకు పోవాలి అందుకు ఇండియా కూటమి అభ్యర్థుల ను గెలిపించడమే మన ముందు ఉన్న లక్ష్యం అని తెలిపారు. కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో జార్ఖండ్ రాష్ట్రాన్ని పెట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని చైతన్యం గల కాంగ్రెస్ కార్యకర్తలు ఝార?ండ్ రాష్టాన్ని, ఇక్కడి వనరులను ఆ దోపిడీ దారుల నుండి కాపాడు కోవాల్సిందిగా పిలుపు నిచ్చారు. ఝార?ండ్ ప్రజలు డబ్బుకు లొంగి పోయే రకం కాదని వాళ్ళకి వివేచన, విచక్షణ ఉందనీ ఆ పరంపరను కాపాడాల్సిందిగా పిలుపు నిచ్చారు. బ్లాక్, గ్రామ కాంగ్రెస్, పోలింగ్ బూత్ అధ్యక్షులు సమావేశమై విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఇండియా కూటమి ఇస్తున్న హామీలు, మేనిఫెస్టోను ఓటర్లకు పెద్ద ఎత్తున వివరించాలని, విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రాంఘర్ అభ్యర్థి మమతా దేవిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అలాగే కూటమి అభ్యర్థులను అందరినీ గెలిపించాల న్నారు. ఈ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఏఐసీసీ నాయకులు గులాం అహమద్ మీర్ ,ఏఐసీసీ సెక్రటరీ సిరివెళ్ల ప్రసాద్, జార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కేశవ్ కమలేష్ మహతో, షహ నాజ్ అన్వర్ , మైనారిటీ సెల్ అధ్యక్షులు తారీక్ అన్వర్ ,షకీల్ అహ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు స్థానిక నియోజక వర్గ నాయకులు, మండల ,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఆహా టీ కేఫ్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని, డా.కూరపాటి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

స్థానిక 58వ డివిజన్ నివాసి రమ్యశ్రీ బిల్డర్స్ అధినేత ధారావత్ నగేష్ మరియు వంశీ ఆహ్వానం మేరకు ఖమ్మం కొత్త బస్టాండ్ దగ్గర రామాలయం గుడికి ఆపోజిట్ బైపాస్ రోడ్డు ( రెహబాత్ నగర్ ) ప్రాంతంలో ఆహా టీ కేఫ్ ను రాష్ట్ర కాంగ్రెస్



పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు, కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత డా.ప్రదీప్ కుమార్ కూరపాటి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి పరశురాం, ఊడుగు రమేష్ గౌడ్, పెండం సూరాంజనేయులు, ఆంగోతు లక్ష్మణ్, ఆలస్యం శేఖర్, సురేష్, వీరభద్రం, సాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# హామీలను వెంటనే అమలు చేయాలి

- సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- ఉత్సాహపూరితంగా సిపిఎం వన్ టౌన్ మహాసభలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ వ%శీ%జాకు లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. జాతీయ కార్యదర్శి చిత్రపటానికి నున్న నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం షేక్ బేగం, చిన్న శ్రీనివాస్, కురపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య తేవడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి ఏం ఏ జబ్బర్ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అఫ్రోజ్ సమిన, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వర రావు, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, తిరుపతి రావు, యర్రా శ్రీనివాస్, మీరా సాహెబ్, విష్ణు వర్ధన్, బషిరుద్దీన్, ఉపేందర్, నాయకులు మోటమర్రి జగన్మోహన్రావు, ఏఎస్ కుమార్, యాదగిరి, గట్టగిరి, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం వన్ టౌన్ కార్యదర్శిగా షేక్, నాగుల మీరా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 22 మందితో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు.



# ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చెయ్యండి: గుంతేటి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఈ నెల 15 వ తేదీన ఖమ్మం ఓయాసిస్ రిసార్ట్ లో జరిగే మాల .మాల ఉపకులాల ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో గుంతేటి వీరభద్రం అధ్యక్షతన ప్రెస్ మీట్ జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా మాల మహానాడు ఎస్సి అక్రమ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ గుంతేటి విరభద్రం. అధ్యక్షతన జరుగు మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రవేట్ ఎంప్లాయిస్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కాంట్రాక్టింగ్ మరియు లాయర్స్ డాక్టర్స్ ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని 15 తారీకు నాడు జరగబోయే కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు ఈ మాసభకు రాష్ట్ర నాయకులు వివేక్ చెన్నూరు శాసనసభ్యులు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తోపాటు మాల మహానాడు నాయకులు జి చెన్నయ్య సర్వయ్య తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు కార్యకర్తలు మాల కుల బంధువులందరు కూడా పాల్గొనాలని గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మోటపోతుల బాబురావు. ఈ ప్రెస్ మీట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు మరియు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్స్ మూడుసుజాకోబ్ స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ దమాల సత్యం గుమ్మడి కనకరాజు కొర్లపాటి చిరంజీవి పేరం మల్లయ్య మీడియా ఇన్చార్జి పాగా యోనా తొగర భాస్కర్ గొట్టిముక్కల శ్రీనివాస్ దారా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మల్లు నందిని విక్రమార్క





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా కేంద్రంలో స్వర్ణ భారతి కళ్యాణ మండపం నందు కొప్పుల రవి,అనిత దంపతుల కూమార్తె హారిక పెంటేల వెంకటేశ్వర్లు,రేణుక దంపతుల కూమారుడు మనోజ్ కుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క వారితో పాటు వివిధ హొదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పొలాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలి

- ఏదులాపురం సెక్షన్ ఏఈ జిల్లా ప్రభాకర్ రావు
- గుర్రాలపాడు లో విద్యుత్ శాఖ పొలం బాట

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి



విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా రైతులు పొలాల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఏదులాపురం సెక్షన్ ఏఈ జిల్లా ప్రభాకర్ రావు అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు గ్రామంలో "విద్యుత్ శాఖ" పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోటార్ల వద్ద విద్యుత్ సరఫరా వైర్లు ఎలా ఉన్నాయి, ఏమైనా ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని క్షుణ్ణంగా పరిశీలన చేసుకొని ఆన్ చేసుకోవాలన్నారు. అలాగే విద్యు త్ నియంత్రికలు, ట్రాన్స్ఫార్మర్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఏమైనా ప్రమాదకర పరిస్థితులు తారాసపడితే తక్షణమే విద్యుత్ అధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మోటార్లకు కెపాసిటర్లు వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు . అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ కోటేశ్వరరావు , అసిస్టెంట్ లైన్మెన్ యూసఫ్, లైన్ ఇన్స్పెక్టర్ జాకీర్ షరీఫ్, హనుమాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికుడు ఏసు, రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ ఆత్మీయ పరామర్శ





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఖమ్మం నగరంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఖమ్మం ప్రముఖ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర రావు సతీమణి రమాదేవి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఖమ్మం బ్యాంకు కాలనీ నందు పాటిబండ్ల సుదర్శన్ తల్లి రాణి ప్రమీల గారు ఇటీవల మరణించగా వారికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఇందిరా నాగర్ నందు బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ఊర్మిళ తల్లి సౌభాగ్య గారు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు మొతారపు శ్రావణి సుధాకర్, నాయకులు బుర్రి వినయ్ కుమార్,ప్రచార కార్యదర్శి షకీనా,వంగవీటి శ్రీను,పాషా,ఉస్మాన్, చారి, జగదీష్, కిషోర్,ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నామ సాయిరాం జన్మదిన వేడుకలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు సోదరుడు నామ రామారావు కుమారుడు నామ సాయిరాం పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం లోని నామ గారి స్వగృహం వరలక్ష్మి నిలయం లో నామ సేవా సమితి సభ్యులు సాయిరాం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ సమక్షంలో సాయిరాం కేక్ కట్ చేసి, నామ ఆశీర్వాదం తీసుకున్నాడు. నామ నాగేశ్వరరావు సాయిరాం కు కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్, కోటేశ్వరరావు, నామ యూత్ సభ్యులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, హరీష్, రమణ, నరేష్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు





**ఖమ్మం టౌన్ (మధిర), కెరటం న్యూస్**

కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మధిర మండలం మహాదేవపురం గ్రామంలో ఈరోజు సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ మరియు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారని వారికి అండగా ఉంటామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనతో మహిళలు, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని తెలిపారు. వారితో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు



అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాటంనేని రమేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్, మామిళ్లగూడెం నందు అడ్వకేట్ కాటంనేని రమేష్ కుమార్తె మరియు గొంది శివ శంకర్ రావు కుమారుడు ఫణి రామ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం జరగగా ఈ వేడుకలో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మోరంపూడి ప్రసాద్ రావు, వట్టికొండ పాపారావు, జాగర్లమూడి రమేష్, మల్లెంపాటి రంజిత్, తన్నీరు రాము, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, తాళ్లూరి హరీష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలభిషేకం



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రజా ప్రభుత్వంనికి కృతజ్ఞతలు తెలిపి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో.. శ్రీరాముల నాగేశ్వరరావు.కే .వెంకటేశ్వర్లు. జి .నరేందర్. కే .నారాయణ. మరియు విద్యార్థి, విద్యార్థినీయుల తల్లిదండ్రులు అందరు కలిసి. తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ద

## ఇందిరమ్మ గ్రామ కమిటీలలో రాజకీయ జోక్యం నివారించాలి

- **సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్**




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 10 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల హామీలు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం కోసం గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేసి లబ్ధిదారులను ఎంపిక చేయనుండగా ఈ ఇందిరమ్మ కమిటీలలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ములకపాడు యలమంచి సీతారామయ్య భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అరులైన పేదలందరికీ అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి అని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచన చేశారు, రేషన్ కార్డులు లేని అరులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు, ఎస్టీలకు గత ప్రభుత్వం ట్రైకర్ లోన్ లబ్ధిదారుని ఎంపిక చేసి డబ్బులు మంజూరు చేయలేదని వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ,వై. శ్రీనుబాబు, బోల్లి సూర్యచంద్రరావు, మర్మం సమ్మక్క, కొడాలి లోకేష్ బాబు, సోడి రాంబాబు,వాగే ఖాదర్ బాబు, సోయం వీర్రాజు, కొమరం చంటి, గుడ్ల సాయి రెడ్డి,సరియం ప్రసాద్, కట్టోజు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మా చిరిగుండం గ్రామంలో కూడా సమగ్ర సర్వే చెయ్యాలని వేడుకుంటున్న ఆదివాసీలు





**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 10:** దుమ్ముగూడెం మండలం నారాయణరావు పేట గ్రామ పంచాయతీ చిరిగుండం ఆదివాదివాసి గ్రామలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ను చేపట్టాలని ఆ గ్రామ ఆదివాసి కుటుంబాలు అధికారులను వేడుకుంటున్నాయి. ఈనెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం కాగా నారాయణరావుపేట గ్రామపంచాయతీలో అన్ని గ్రామాలకు సర్వే సిబ్బంది ఇంటింటికి సర్వే స్లిప్పులను అతికించారు కానీ ఈ సిరిగుండం వలస ఆదివాసి గ్రామానికి స్లిప్పులు అతికించలేదు. దీంతో ఆ అధికారులను సిబ్బందిని గ్రామస్తులు ఎందుకు మా గ్రామానికి స్లిప్పులు అతికించలేదని తెలుసుకోగా మీ గ్రామం సర్వే లిస్టులో లేదని అధికారులు సర్వే చేయొద్దన్నారని వారు తెలపడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత 30 సంవత్సరాల క్రితంనుండి గ్రామాన్ని ఏర్పారుచుకొని స్థిర నివాసలు కట్టుకొని పోడు భూములు సాగు చేసుకుంటూ ఈ గ్రామంలో జీవిస్తున్నామని తెలంగాణా ప్రభుత్వం మాకు ఆధార్ కార్డులు వంద రోజుల పని గ్యారంటీ కార్డులు రేషన్ కార్డులు ఇచ్చిందని ఓటు హక్కుకూడా కల్పించిదని అంగన్ వాడి సేవలు దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సేవలు అందుతున్నాయని ఈ ప్రాంత పోడు భూముల సమస్యపై ఫారెస్ట్ అధికారులు మాపై కేసులు కూడా పెట్టి ఉన్నారని ఇన్ని చేస్తున్న ప్రభుత్వం సమగ్ర సర్వే నుండి గ్రామాన్ని మినహా ఇంచడం బాధాకరమనీ సిరిగుండం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో అనేక రాజకీయ పార్టీలు మా ఓట్ల కోసం మా గ్రామాన్ని సందర్శించి మా ప్రభుత్వం వస్తే మీకు అండగా ఉంటామని పోడు భూములకు పట్టాలిస్తామని గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని ఎన్నో వాగ్దానాలు చేస్తున్నారని కానీ ఎన్నికలలో గెలిచాక మా వంక చూడనే చూడటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు ఇతర దేశాల నుండి వలస వచ్చిన వారి వలె మమ్ములను హీనంగా చూస్తున్నారని భారతదేశంలో ఓ ఆదివాసి బ్రతుకు దెరువు కోసం ఇలా వచ్చి బ్రతకడం నేరమా అని ప్రశ్నిస్తున్నారు. మావలే అనేక మండలాలలో అనేకమంది వలస ఆదివాసులు వచ్చి గ్రామాలు ఏర్పరచుకొని నివసిస్తుండగా వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని హక్కులు కల్పిస్తూ అన్ని అభివృద్ధి పనులు చేపడుతూ వారిని గుర్తించిన ప్రభుత్వం మమ్ములను మాత్రం ఎందుకు వద్దంటుందో అర్థం కావట్లేదని ఆదివాసీలు బాధను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారులు ఇప్పటికయినా చిరిగుండం గ్రామాన్ని సమగ్ర సర్వే జరిపి గ్రామాన్ని గుర్తి%శీ%చాలని గ్రామస్తులు కోరుతున్నారు. సిరిగుండం గ్రామ సమగ్ర కుటుంబ సర్వే అధికారులు జరపమన్న విషయం తెలుసుకున్న ఆదివాసీ నాయకులు సరియం కోటేశ్వరరావు ఆదివారం ఆగ్రామాన్ని సందర్శించిన గ్రామస్తులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరిగుండం గ్రామస్తులు పొరుగు దేశం పాకిస్తాన్ నుండి నేపాల్ నుండి వలస వచ్చిన వారు కాదని భారత దేశంలో పౌరులు ఎక్కడైనా నివసించే హక్కు నీ రాజ్యాంగంలో కల్పించి నప్పటికీ తెలంగాణా అధికారులు సిరిగుండ%శీ% గ్రామాన్ని సమగ్ర సర్వే చేయకుండా మినహా హించడం బాధాకరం అన్నారు ఈవిషయమై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐ టి డి ఎ పి ఓ లను కలిసి సమస్యను విన్నవించ నున్నట్లు తెలిపారు. అవసరం అయితే ఈ సమస్యపై చట్ట పరంగా నైస్ స్థానంలో పోరాడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాస్తులు సవలం పుల్లయ్య మడకం రమేష్ రవ్వ భీమయ్య మడకం నందా మడకం ఉంగయ్య మడివి దేవి కోవాసి ఉంగమ్మ వుయికా చుక్కమ్మ మడివి కోసి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో రెండు గడ్డిలు దగ్ధం

- **5 లక్షల రూపాయల ఆస్తి నష్టం**



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 10** మండల పరిధి లచ్చగూడెం గ్రామంలో ఆదివారం సంభవించిన అగ్ని ప్రమాదంలో రెండు గడ్డిలు పూర్తిగా దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం లచ్చిగూడెం గ్రామానికి చెందిన మీడియం సవిత అనే మహిళ తన ఇంట్లో సెల్ఫోన్ చార్జింగ్ పెట్టి అదే గ్రామంలో కొద్ది దూరంలో ఉన్న చర్చికి వెళ్లి ప్రార్థనలు చేస్తున్నారు. ఈ క్రమంలో సవిత ఇంటి నుండి బాంబు పేలిన తీరుగా పెద్ద సౌండ్ రావడంతో వెంటనే మంటలు వ్యాప్తి చెందాయి. క్షణాల్లోనే ఆ ఇంటిని చుట్టుముట్టిన మంటలు పక్కనే ఉన్న మీడియం రాజేష్ ఇంటికి కూడా వ్యాపించి మంటలు చెలరేగాయి. ఈ సమయంలో ఈ రెండు ఇళ్లకు సంబంధించిన వ్యక్తులు ఎవరు ఇంట్లో లేరు. భారీ శబ్దం రావడంతో ఈ రెండిళ్ల సమీపంలో గల కొంతమంది గ్రామస్తులు తమ వరి పొలం నుండి వడ్లు తీసుకొని ఇంటికి వచ్చిన క్రమంలో ఈ రెండు ఇలాంటి వద్దకు వెళ్లి పరిశీలించగా అప్పటికే మంటలు రెండు ఇళ్ళను చుట్టుముట్టి ఇంట్లో వస్తువులు బయటకు తీర్చే పరిస్థితి లేకుండా పోయింది. చర్చి వద్ద ఉన్న మీడియం సవితకు విషయం తెలిసి హుటాహుటిన తమ ఇంటి వద్దకు వచ్చి చూసేలోగా ఇల్లంతా భారీ మంటలు చెలరేగుతూ ఉన్నాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించక అగ్నిమాపక వాహనం లచ్చిగూడెం అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకొనేలోపే రెండు ఇల్లులు కాలి బూడిదైయ్యాయి. మంటలు ఇతర ఇండ్లకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. ఈ అగ్ని ప్రమాదంలో రెండు కుటుంబాలకు చెందిన కుటుంబీకులు కట్టుబట్టలతో మిగిలారు. మీడియం సవిత ఇటీవలే తన పొలం నుంచి 20 బస్తాల ధాన్యం తన ఇంట్లో నిల్వ ఉంచగా అది కూడా పూర్తిగా కాలిపోయాయి ఈ అగ్ని ప్రమాదంలో రెండేళ్లకు సంబంధించి సుమారు 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని బాధితులు తెలిపారు